

18 వ వసంతంలోకి

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





బుధవారం 12 ఫిబ్రవరి 2025 పేజీలు 8

### ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రజలకు

# మెరుగైన వైద్యం అందేలా చూడాలి

**పీఏసీ సమావేశంలో అధికారులకు సూచించిన చైర్మన్ అరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ విభాగం ఆడిట్ పేరాల పై అసెంబ్లీ ప్రాంగణంలోని కమిటీ హాలులో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధ్యక్షతన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు టి. భాను ప్రసాదరావు , రేవూరి ప్రకాష్ రెడ్డి , అహ్మది బిన్ అబ్దుల్లా బాలల , అకౌంటెంట్ జనరల్ , పి. మాధవి అసెంబ్లీ లేజిస్లేచర్ డాక్టర్. వి నర్సింహా చార్యులు వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చోంగ్తు ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అన్నారు.,పేద ప్రజలు ఎవరు వైద్యం కోసం ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పరీక్షల కోసం వచ్చే వారికి అన్ని రకాల వసతులు కల్పించాలని, వైద్య పరీక్షలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడలని అన్నారు. వైద్య పరీక్షల కోసం వాడే పరికరాల వాడకం, నిర్వహణ సక్రమంగా చూడాలని , నిరంతరం పర్యవేక్షి ంచాలని అన్నారు. కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ ను మెరు గుప చాలని, బస్తీ దవాఖానలలో వైద్య నిర్వహణ పనితీరు మెరుగుపర్చాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేయాలని, నిత్యము పర్యవేక్షణ చేయాలని చైర్మన్ గాంధీ తెలిపారు . ఆడిట్ పేరా 3.7 క్రియ రహిత పరికరాలు, ఆడిట్ పేరా 3.5 మానసిక ఆరోగ్య సంస్థ లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటు గూర్చి. ఆడిట్ పేరా 3.4 రక్త భాగాల కారకాల యూనిట్ల పనితీరు , ఆడిట్ పేరా 3.10 పీజీ సీట్ల పెంపు కోరుకు ,ప్రభుత్వ కళశాలను బలోపేతం మరియు ఉన్నతికరణ చేయడం , ఆడిట్ పేరా 3.11 పనిచేయని మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ ల గూర్చి సవివరంగా చర్చించార

### చెరువులను ఆహ్లాదకరంగా

# తీర్చిదిద్దుతాం

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : ప్రజలు ఆహ్లాదం కోసం వాడుకునే విధంగా చెరువులను తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని, చెరువు చుట్టూ ఒక ప్రణాళిక ప్రకారం మొక్కలు నాటాలని, ప్రజలు ఉదయం, సాయంకాలం సేద తీరేందుకు, పిల్లలు ఆహ్లాదం కోసం సందర్శించే విధంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అధికారులకు సూచించారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని తుర్క చెరువు, శ్రీరామ్ కుంట చెరువులను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, మాజీ కార్పొరేటర్లు, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ చెరువుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని, చెరువుల పరిరక్షణతో సమీప కాలనీవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పర్యావరణ పరిరక్షణ చెందుతుందన్నారు. గత పదేళ్ల కాలంలో మిషన్ కాకతీయ పథకం కింద నియోజకవర్గ పరిధిలోని అనేక చెరువులను

మిగతా 2లో

# అనాధ విద్యార్థులకు ఏఎస్ఎఫ్ బీబీక్యూ రెస్టారెంట్‌లో ఆతిథ్యం

- చిన్నారులతో కలిసి డిన్నర్ చేసిన మంత్రి సీతక్క
- వన్ ఈవెనింగ్ ఆఫ్ టు గెదర్ అండ్ జాయ్ కాన్సెప్ట్‌తో ఏఎస్ఎఫ్ బీబీక్యూ చిన్నారులకు ఆతిథ్యం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : సంపాదించిన సంపాదనలో కొంత సమాజ శ్రేయస్సుకోసం వినియోగించాలని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. చిన్నప్పుడే పిల్లల్లో సేవ భావం పెంపొందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిలో ఉందన్నారు. చిన్ననాటి ఉంటే పిల్లల్లో పెద్దలపట్ల సమాజం పట్ల ఎలా నడుచుకోవాలి నేర్పించాలని హితవు పలికారు. హైదరాబాదు జూబ్లీహిల్స్ లోని ఏఎస్ఎఫ్ బీబీక్యూ గ్రిల్ రెస్టారెంట్ లో ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి ఆమె కాసేపు సరదాగా గడిపారు. వారి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో చిన్నారులతో పాటు మంత్రి పాలుపంచుకొని వారిలో ఆనందాన్ని నింపారు. సామాజిక బాధ్యతగా చిన్నారులకు మంచి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సంస్థ నిర్వాహకులు కాడ అఖిల్ ఆరిఫ్ అలీ అన్నారు. చిన్నారుల్లో ఆనందం నింపడమే వన్ ఈవెనింగ్ ఆఫ్ టుగెదర్ అండ్ జాయ్ కార్యక్రమం పేర్కొన్నారు. ఎన్జీవో చెందిన 70 మంది చిన్నారులకు ఆహార అందించడం ఆనందంగా ఉందన్నారు.

### అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి

# విస్తృతంగా తీసుకెళ్ళాలి

**మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బి. మోహన రాజు ఆధ్వర్యంలో మంగళవారం గౌతంనగర్ లో కాంగ్రెస్ పార్టీ నేతలతో కోఆర్డినేషన్ సమావే శం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యేమైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్న 6 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అదే విధంగా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఎప్పటికప్పుడు సమర్ధ వంతంగా తిప్పికొట్టాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే నాయకులు, కార్యకర్తలకు అధిష్ఠానం తప్పకుండా

మిగతా 2లో

# చెరువులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం

**మొదటి పేజీ తరువాయి :**

అభివృ్ాఎద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులను అభివృ్ాఎద్ధి పరుస్తామని అన్నారు. అంతకముందు స్థానికంగా గల హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ స్వామివారికి, కనకాల మేడలమ్మ దేవాలయంలో అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ, మేనేజర్ జయరాజ్, పవన్, ఏఈ ప్రవీణ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు జ్యోతి నర్సింహా రెడ్డి, బొర్రాదేవి చందు ముదిరాజ్, పెద్ది రెడ్డి సుజాత, బాలాజీ నాయక్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, చంద్రగిరి జ్యోతి సతీష్, ఉపాధ్య క్షులు అజయ్ చౌదరి, 29వ డివిజన్ అధ్యక్షులు నర్సింహ రాజు, నాయకులు సాంబశివరెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.కే.ఖాన్, స్వామి, దశరథ్, జస్వంత్, ముత్యాలు, బిక్షపతి, మేకల మధుసూదన్, సంద్ర వెంకటేష్, ప్రదీప్,



అజయ్ చౌదరి, దూసకాంతి వెంకటేష్, విష్ణు, ఎన్ఎ ంసి మహి ళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, మహిళా నాయకులు కృ్ాఎష్ణ మంజరి, లత, బాచుపల్లి డివిజన్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్–సౌత్ వెస్ట్ జోన్–హబీబ్‌నగర్ పోలీసుల టీమ్‌తో నిషేధిత విదేశీ సిగరెట్ల స్వాధీనం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,సౌత్ వెస్ట్ జోన్ టీమ్‌లు సంయుక్తంగా హబీబ్‌నగర్ పోలీసులతోకల్సి నిషేధిత విదేశీ సిగరేట్ రాకెట్‌ను అడ్డుకట్టవేసి, ఇద్దరు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి సుమారు రూ.20లక్షల 50వేల విలువైన విదేశీ సిగరేట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....ఆగాపురాకు చెందిన మహ్మద్ ఇమ్రాన్ (42),అఫ్జల్‌సాగర్‌కు చెందిన మహ్మద్ ఆయూబ్ (50)లు స్నేహితులు. మహ్మద్ ఇమ్రాన్ నిజామాబాద్ ప్రాంతానికి చెందినవాడని,ఇతను బ్రతుకు తెరువుకోసం నగరానికి వలసగా వచ్చి, ఆగాపురాలో ఎస్.ఎన్.ట్రేడర్స్ పాన్ మసాల పేరుతో వ్యాపారంను ప్రారంభించాడు.గత కొన్ని ఏళ్లుగా ఇతను నిషేధిత విదేశీ సిగరేట్లను రహస్యంగా నగరంలో ఆటో డ్రైవర్ల సహకారం తీసుకుని, నిషేధిత విదేశీ సిగరేట్లను అధిక ధరకు అమ్ముతూ అధిక లాభాలను గడించేవాడని ఆయన చెప్పారు. ఇతను అమ్ముతున్న విదేశీ సిగరేట్లవల్ల కస్టమ్ డ్యూటీ, జి.ఎస్.టి.ను ఏగ్గొట్టి,ప్రభుత్వ ఆదాయానికి గండిపెడుతుండేవాడు, అయితే, ఏవరైతే అసలైన విదేశీ సిగరేట్లను అమ్ముతున్న దుకాణాదారులు తమవద్దనున్న విదేశీ సిగరేట్లు అమ్ముడు పోకపోవడంతో, వీరికి తీవ్ర అనుమానం రావడంతో, వారు తమ పోలీసులకు తగిన సమాచారం అందించారని ఆయన చెప్పారు. తమ పోలీసులు రంగంలోకి దిగి, హబీబ్‌నగర్ పోలీసులతోకల్సి వేర్‌హౌజ్ మీద తమ పోలీసులు దాడులు నిర్వహించి, ప్రధాన నిందితుడు ఇమ్రాన్, ఆటో డ్రైవర్‌లను అరెస్టు వారివద్దనుంచి సుమారు రూ.20లక్షల 50వేల విలువైన విదేశీ నిషేధిత సిగరేట్లను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్. బాలస్వామి,హబీబ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ టి. రాంబాబు,ఎస్.ఐ. ఎస్. సాయికిరణ్,తోపాటు టాస్క్‌ఫోర్స్,హబీబ్‌నగర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగ అమర కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

- మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి
- 9% రిజర్వేషన్ మాదిగలకు కేటాయించడానికి స్వాగతిస్తున్నాం
- భవిష్యత్తులో 12% రిజర్వేషన్ కార్యచరణ సీఎం రేవంత్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 11) : తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘంగా సాగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల కుటుంబాలను మాదిగ ఉద్యమకారులను ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శంషాబాద్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాదిగ నాయకులు గుంటి ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో పిడమర్తి రవి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మాదిగ అమరవీరుల కుటుంబాలకు భారీగా ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇద్దరమ్మాయిలు 250 గజాల ఇంటి స్థలం ఇతర సంక్షేమ పథకాలు అందించాలని నీ విజ్ఞప్తి చేశారు. మాదిగ అమరవీరుల గురించి ఉద్యమకారుల గురించి వారి సంక్షేమం గురించి కృష్ణ మాదిగ కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అడిగే దమ్ము లేదని అన్నారు.మూడు దశాబ్దాలకు పైన జరిగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముగింపు పలికిందని మాదిగలు అంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన వెంట ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చరిత్ర ఆత్మకమైన ఎస్సీ వర్గీకరణ అమలు రాష్ట్రంలో మాదిగలకు వారి వాటా దక్కే విధంగా ఉన్నదని అన్నారు 9% రిజర్వేషన్ మాదిగల కేటాయించడానికి పూర్తిగా స్వాగతిస్తున్నామని భవిష్యత్తులో 12% రిజర్వేషన్ కోసం కార్యచరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద గండు శ్రీధర్ జన్మదిన వేడుకలు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రవి గుంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు మహమ్మద్ నజీరుద్దీన్, శ్రీనివాస్ యాదవ్, పెద్ద గండు శ్రీధర్, భాస్కర్, రమేష్, సురేష్, భీమ్ రావు యాదవ్, మన్నే మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను అధికారులు పరిష్కరించాలి

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 11) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మంచినీటి సమస్యల పరిష్కారానికి అదికారులు చర్యలు తీసుకోవాలని ఆల్‌కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌ను కోరారు. మంగళవారం ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు పీసరి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేఎంసీ జలమండలి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఫెడరేషన్ సభ్యులతో కలిసి మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆల్‌కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డు పక్కనే ఉన్న పలు కాలనీల సమీపంలో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితంగా మారాయన్నారు. ప్రధానంగా ఇండస్ వ్యాలీ, సాయిబాలాజీ నగర్, తిరుమల హిల్స్ కాలనీ, యాదయ్య నగర్ కాలనీ, కేకే నగర్ 1 లోని కొన్ని ప్రాంతాలు గత పది సంవత్సరాలుగా మంచినీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మేరకు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. నీరంతా కలుషితం కావడంతో స్థానిక ప్రజలు కులాయి నీటి పైనే ఆధారపడాల్సి వస్తుందని ఆవేదన చెందారు. పెరిగిన నీటి వినియోగం దృష్ట్యా మంచినీటి సదుపాయాన్ని మరింత మెరుగుపరచాలన్నారు.

ఈ మేరకు స్పందించిన మేనేజర్ ఈ నెల 20 వ తేదీన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం కాకపోతే ఈ నెల 22 తేదీన పెద్ద ఎత్తున ఆల్ కాలనీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బండ్లగూడ చౌరస్తాలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ పీసరి వినయ్ రెడ్డి, తిరుమల హిల్స్ కాలనీ అద్యక్షులు హరీష్‌గౌడ్,పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

## కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : చదువుతోపాటు యువత అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఎల్ బి స్టేడియంలో జరిగిన బాడీ లిఫ్టింగ్ కార్యక్రమంలో నిజాంపేట్ రాజీవ్ గృ్ాఎహకల్పకు చెందిన రమేష్ మొదటి బహుమతి పొందాడు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. కె ఎస్ ఆర్ అతన్ని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సుదర్శన్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి

# విస్తృతంగా తీసుకెళ్ళాలి

**మొదటి పేజీ తరువాయి :**గుర్తింపు నిస్తుందన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శ్రీవాసన్, వారి బృందం బాలు, రాబర్ట్, రాజశేఖర్, శంకర్, లడ్డూ, మహేష్, నాగరాజ్ మరియు మధు రెడ్డి మైనంపల్లి హన్మం తరావును మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జీఎన్ వీ సతీష్ కుమార్, బోనగిరి పాండు, క్రాంతి, దాస్, మణి, గౌతంనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు రాంచందర్, సనాది శంకర్, ఫరీద్, నాగరాజు,లక్ష్మీకాంత్ రెడ్డి, కొమురయ్య,సంపత్ గౌడ్, జీవన్ రెడ్డి, రాం దాస్ సంతోష్ ముదిరాజ్, ఇస్తారి, శ్రీరామ్, వినోద్ యాదవ్,సయ్యద్ మబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కరాటే శిక్షణ నేర్చుకోవాలి : గణేష్ మాస్టర్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 11) : ఆత్మ రక్షణ కోసం యువతీ, యువకులు కరాటే శిక్షణ పొందాలని, కరాటే శిక్షణతో శారీరక మానసిక దృఢత్వం పెంపొందించుకోవచ్చని జీకే అకాడమీ నిర్వహకులు గణేష్ మాస్టర్ అన్నారు.మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ, నీలం సంజీవరెడ్డి నగర్ కాలనీలోని జీకే అకాడమీలో సక్సెస్ మీట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ మాస్టర్ మాట్లాడుతూ విశాఖ పోర్టు స్టేడియం వేదికగా ఈనెల 6 నుండి 9వ తేదీ వరకు రెండవ అంతర్జాతీయ కరాటే పోటీలు నిర్వహించారని, ఈ పోటీలలో వివిద దేశాలకు సంబంధించి 1200 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు.ముగింపు వేడుకలకు ప్రముఖ సినీ నటుడు, మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు సుమన్ ముఖ్య అతిధిగా హాజరై పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ పోటీలలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ కాలనీ జీ కే కరాటే అకాడమి విద్యార్థులు 9 మంది కటా, కుమితే విభాగాలలో పాల్గొని15 పథకాలను సాధించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆత్మ రక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలనీ సూచించారు.విద్యార్థుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందన్నారు.అనంతరం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళ కోచ్ కవిత, గ్రాండ్ మాస్టర్ నరేందర్, సీనియర్ మాస్టర్లు నర్సింగ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయాల కులపతులను కేంద్రం నియమించా లనుకోవడం, రాజ్యాంగ ఉల్లంఘన, రాష్ట్రాల హక్కులకు పెను ముప్పు



**మాలమహానాడు. జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ**

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ప్రజలకు విద్యను దూరం చే యడానికీ, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పురోగతికి కేంద్రం లోని మోడీ ప్రభుత్వం, ఆర్ ఎస్ ఎస్ ల దీర్ఘకాళిక ప్రణాళికను యూనివర్సిటీల వైస్ ఛాన్సర్ ల నియామకాల్లో కేంద్రం నేరుగా జోక్యం చేసుకోవడం రాజ్యాంగం ఉల్లంగన కిందకే వొస్తుందని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ దుయ్య బట్టారు. సైఫాబాద్ లోని బిర్లా మందిర్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాజాగా స్వీయ లబ్ది కోసం బిజెపి ప్రభుత్వం దేశంలోని అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో, ఉప కులపతులను కేంద్ర ప్రభుత్వం నియమించాలనే నిర్ణయం అగ్రకులాలకు మాత్రమే విద్యను అందించి, మిగిలిన కులాలకు అందనీయకుండా, నాటి బ్రాహ్మణ విధానాలను ముందుకు తీసుకొస్తున్నారని, 5శాతం లేని అగ్రకులాలకు 10శాతం రిజర్వేషన్లు ఆర్ ఎస్ ఎస్, బిజెపి కుట్రలో భాగమేనని పబ్బతి స్పష్టం చేశారు.దేశంలోని ఆయా రాష్ట్రాలు, విశ్వవిద్యాలయాల్లో ఉపకుల పతులనుఎంపిక చేసుకుని నియమించడం రాజ్యాంగ బద్ధమైన హక్కును నేడు కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తన స్వంత అజెండాను రుద్దాలని నిర్ణయించడం సహించరానిదని విమర్శచించారు.రాజ్యాంగం ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకి సంపూర్ణ అధికారం ఉందని, అది రాజ్యాంగ హక్కుగా నేటికీ కొనసాగుతున్న, ఈ అంశంలో బిజెపి కావాలని జోక్యం చేసుకోవడం రాష్ట్రాల అధికారాల్లో బలవంతంగా జోక్యం చేసుకోవడమే అవుతుందని పబ్బతి శ్రీకృష్ణ మండిపడ్డారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య దక్కోద్దనీ, బి. ఏ, బి. ఎస్. సి, బీకాం, లాంటి డిగ్రీ కోర్సుల్లో, ప్రవేశాలకు విద్దూరంగా విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు పెట్టడం అనే కుట్రపూరితమోడీ నిర్ణయం ద్వారా ఎస్సి, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల విద్యార్థులకు ప్రత్యక్షంగా విద్యను దూరం చేయడమేనని పబ్బతి అగ్రహం వ్యక్తం చేశారు. మోడీ నిర్ణయం రాజ్యాంగ స్ఫూర్తికి, అందరికి సమాన విద్య అనేటువంటి రాజ్యంగ అంశాలకు పూర్తిగా విరుద్ధంగా కేంద్ర పాలన సాగుతోందని విమర్శించారు.

# సృజనాత్మకతను రేకెత్తించిన ఒరిగామి వర్క్ షాప్



### అరుణ్ దేశాయ్ నేతృత్వంలో కాగితం మడతపెట్టే కళపై రెండు రోజుల శిక్షణ





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల ఒక స్ఫూర్తిదాయకమైన ఒరిగామి వర్క్ షాపును నిర్వహించింది. ఇది తొలి ఏడాది విద్యార్థులకు కాగితం మడత పెట్టే క్లిష్టమైన కళ,దాని నిర్మాణ అనువర్తనాలను పరిచయం చేయడానికి రూపొందించారు. గణితశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్, భారతదేశ ఏకైక పేపర్ ఇంజనీర్ అరుణ్ దేశాయ్ నేతృత్వంలో జరిగిన ఈ వర్క్ షాప్ విద్యార్థులకు సృజనాత్మకత, సాంస్కృతిక వారసత్వం, సాంకేతిక నైపుణ్య అభివృద్ధిలపై లోతైన అవగాహనను కల్పించింది. ఆచరణాత్మక కార్యకలాపాల ద్వారా, ఇందులో పాల్గొన్న ఔత్సాహిక విద్యార్థులు ఉపరితల అభివృద్ధి పద్ధతులపై ప్రత్యేక దృష్టితో, ప్రకృతి నుంచి ప్రేరణ పొందిన కాగితం నిర్మాణం, రేఖాగణిత రూపాలకు కట్-ఫోల్డ్-కన్ స్ట్రక్షన్ విధానాన్ని అలవరచుకున్నారు. విద్యార్థులు త్రీడీ పాప్-అప్ నిర్మాణాల యొక్క ఆకర్షణీయమైన ప్రపంచంలోకి కూడా ప్రవేశించి, నిర్మాణ రూపకల్పనలో వాటి ఆచరణాత్మక అనువర్తనాలపై అవగాహనను పెంపొందించుకున్నారు. ఈ వర్క్ షాప్ వాస్తు శిల్పులకు అవసరమైన లక్షణాలైన సృజనాత్మకత, చక్కటి నైపుణ్యాలను పెంపొందించడమే గాకుండా ,బృంద కృషి, వినూత్న ఆలోచనలను కూడా పెంపొందించింది. ఈ కార్యక్రమం కార్యశాలను అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రుతి గవాలి, నిహారిక కమిసెట్టిల సమన్వయం చేశారు.శ్రమ-నిర్మాణ కార్మికుల సాధికారతపై కార్యశాల: గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల 'శ్రమ-నిర్మాణ కార్మికుల సాధికారత' అనే పరివర్తన వర్క్ షాపును ఎథోస్ ఫౌండేషన్ కు చెందిన గీతా బాలకృష్ణన్ నేతృత్వంలో నిర్వహించింది. ఈ కార్యక్రమం ఆర్కిటెక్చర్ విద్యార్థులు, నిర్మాణ కార్మికుల మధ్య అర్థవంత మైన సమన్వయాన్ని పెంపొందించే వేదికగా పనిచేసింది. విద్యా అభ్యాసం, వాస్తవ ప్రపంచ నిర్మాణ సవాళ్ల మధ్య అంతరాన్ని తగ్గించింది. ముఖాముఖి, ప్రెజెంటేషన్లు, నిర్మాణ స్థల సందర్శనల ద్వారా, విద్యార్థులు, నిర్మాణ పరిశ్రమ యొక్క సంక్లిష్టతలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే గాక, పరస్పర అవగాహనను పెంపొందించి, సమగ్ర అభ్యాస వాతావరణాన్ని సృష్టించింది. నిర్మాణ కార్మికులతో నేరుగా పాల్గొనడానికి, వారి నైపుణ్యాలు, పోరాటాలు, వారు చేస్తున్న కృషిపై లోతైన అవగాహనను పొందే అవకాశం విద్యార్థులకు కల్పించారు. క్విజ్, బృంద ప్రదర్శన, అభిప్రాయ వెల్లడి వంటి కార్యక్రమాలు వారిని మరింత దగ్గర చేశాయి. నిర్మాణ విద్యకు సమగ్రమైన,సామాజికంగా బాధ్యతాయుతమైన విధానాన్ని ప్రోత్సహించడానికి విద్యా పాఠ్యాంశాలలో ఇలాంటి వర్క్ షాప్ లను చేర్చాలని విద్యార్థులు అభిలషించారు.ఈ ప్రభావవంతమైన కార్యశాలను అధ్యాపక సమన్వయకర్తలు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌపోర్ని పాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అమిత్ భట్టాచార్య సమన్వయం చేశారు.

# యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో ' డెక్కన్ హేమటో లింక్ 2.5 - 2025 సదస్సు



### యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ హెమటాలజిస్ట్ డా.గణేష్ జైశేత్వర్

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : రక్త శాస్త్రంలో పురోగతిపై సమావేశం ఈ నెల 22, 23 తేదీల్లో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ హెమటాలజిస్ట్, హెమటో-ఆంకాలజిస్ట్, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ గణేష్ జైశేత్వర్ తెలిపారు. రక్త రుగ్మతలతో పోరాడుతున్న ప్రతి రోగికి ప్రపంచ స్థాయి సంరక్షణను అందిస్తూ ఈ ఆవిష్కరణలలో తాము ముందంజలో ఉన్నామన్నారు. బ్లడ్ డిజార్డర్స్, బ్లడ్ క్యాన్సర్ నివారణకు నూతన ఆవిష్కరణ తీసుకువచ్చేందుకు 'డెక్కన్ హెమటో లింక్ 2.0 -2025' పేరిట ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ మేరకు మంగళవారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 200 పైగా జాతీయ, 10 పైగా అంతర్జాతీయ నిపుణులతో నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ రక్త్ టికిల్, ఎసెన్షియల్ హెమటాలజీ, అడ్వాన్స్‌డ్ హెమటో-ఆంకాలజీ, స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌పై అత్యాధునిక చర్చలను తీసుకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమం లుకేమియా, లింఫోమా, తలసేమియా, అప్లాస్టిక్ అనీమియా, హిమోఫిలియా వంటి ప్రాణాంతక పరిస్థితులను నయం చేయడంలో కీలకం అన్నారు. శాస్త్రీయ పురోగతితో ఒకప్పుడు నయం చేయలేని వ్యాధులను అత్యంత సునాయాసంగా నయం చేయగలదన్నారు. ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ప్రెసిషన్ మెడిసిన్, అధునాతన స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్‌లతో 2025లో హెమటాలజీ భవిష్యత్తు గతంలో కంటే ప్రకాశవంతంగా కనిపిస్తోందన్నారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్ ఇప్పుడు డయాగ్నస్టిక్స్‌లో విప్లవాత్మక మార్పులు చేస్తున్నాయన్నారు.

# టిసిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్‌కు ఘన సన్మానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సమాజ సేవలో డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ చేస్తున్న సేవలు అమోఘం అని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ ములుగారం అన్నారు. మంగళవారం యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ నివాసంలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ సేవలను కొనియాడారు. ఆయన గత నాలుగు దశాబ్దాలుగా చేస్తున్న సేవలకు గుర్తుగా మరియు ఇటీవల అమెరికా దేశం నుండి యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్స్ నుండి అవార్డు పొందినందుకు శాలువా , జ్ఞాపిక తో ఘనంగా సన్మానించారు .

గత 40 సంవత్సరాలుగా నిర్విరామంగా శాంతి, పర్యావరణ పరిరక్షణ, మాదకద్రవ్యాల వ్యతిరేకం, గుట్కా, పాన్ మసాలా సిగరెట్, క్యాన్సర్ నివారణ, క్షయ, కిడ్నీ, గుండె ,జాతీయ సమైక్యత, మతసామరస్యం, యువజన విద్యార్థి సంక్షేమ అభివృద్ధికై నిరంతరం ఎనలేని సేవలందిస్తున్న గొప్ప సామాజిక ఉద్యమకారుడు అన్నారు. ఒకవైపు ప్రభుత్వ విధి నిర్వహణ కొనసాగిస్తూనే మరోవైపు స్వచ్ఛంద సంస్థను స్థాపించి సామాజిక కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం సంతోషకరమని అన్నారు. తమ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు నిరుపేదలకు అందేటట్టుచేస్తున్న కృషిని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రిలు ,గవర్నర్లు, హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర ,రాష్ట్ర మంత్రులతో పాటు మేధావులు చేతుల మీదుగా ఎన్నో అవార్డులను అందుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా జస్టిస్ వామన్ రావు, ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి ,డాక్టర్ శోభనాదేశ్ పాండే ,తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధికారులు, డాక్టర్ రవితేజ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు, మేజర్ డాక్టర్ డి జయసుధ, విద్యావేత్తలు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, శ్రీమతి ఇట్టా ఉదయశ్రీ రెడ్డి, అమెరికాకు చెందిన ఫరూక్ అలీ ఖాన్, విద్యావేత్త డాక్టర్ అక్తర్ అలీ తదితరులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE XXI STJUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT:HYDERABAD

OS.No. 374 of 2025

BETWEEN:

Bhandar Narasimhulu, S/o. Late Pochaiah Bhandar Aged about: 81 Years, Occ: Pvt. Job, R/o. H. No. 8-3-228/492, Rahmath Nagar, Yousufguda, Khairatabad, Hyderabad, Telangana-500045 …Plaintiff

AND

1. The Tahsildhar, Khairtabad Mandal Revenue Office 6-3-628/9/1, Anand Nagar Colony, Khairtabad, Hyderabad, Telangana 500004

2. ALLCONCERNED …Defendants

To:

All Concerned, ...Defendant No. 2

The above-named Plaintiffs had filed the above Suit O.S. No. 374 of 2025 against the Defendants to declare them as the legal heirs of Late Smt. B. Yashodha Rani, who died on 24-01-2014. The above Case posted to 04-03-2025for your appearance of the person who has any objection to declare the Plaintiffs as Legal Heirs of Late Smt. B. Yashodha Rani. Therefore, you are hereby called upon to appear either in person or through an advocate in the above suit before the above said court on 04-03-2025 at 10.30 a.m. failing which the case will be decided on merits in your absence.

(By the order of the Hon'ble court)
Sd/- K. SRINIVASA RAO
V. SURESH KUMAR (TS/480/2004)
Advocates for Plaintiffs
13-1-77/1/A, Motinagar Extension, Erragadda, Hyderabad-18.
Cell: 9948426219, 8328292963

**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: SECUNDERABAD.**

**O.S.No. 109 OF 2025**

Between:

**RALLABANDI SITAMMA** & 3 Others ....Plaintiffs

**AND**

**1. All Concerned &**

**2 The Tahsildar,** (MRO), Secunderabad, Hyderabad District, ..Defendants

To,

**All Concerned ...Defendant No.1**

Please take Notice that the Plaintiffs have filed above Suit to declare them as Legal Heirs of deceased Late. Rallabandi Balakrishna Kishore, S/o. Late R. Dakshina Murthy, and the Plaintiff No. 1, 2, 3 & 4 are the wife: Rallabandi Sitamma and three Children one Daughter Pusunuru Kiranmayee, and two Sons 1. Rallabandi Srikanth and 2. Rallabandi Venkata Satya Poornanand of Late: Rallabandi Balakrishna Kishore, S/o. Late R. Dakshina Murthy and to declare the Plaintiffs as the Legal Heirs of deceased person. The said above O.S.No. 109 of 2025 is posted to **05-03-2025**, for your appearance. Therefore, all of you are hereby directed to appear before the Hon'ble Court either in person or through duly authorized Pleader on **05-03-2025 at 10-30 a.m.** without fail, as otherwise the case will be heard and decided on merits.

**" BY ORDER OF THE COURT"**

Sd/- **T. VINOD KUMAR,** Advocate,
Chamber Office: H.No. 43-173, Hanuman Nagar, Moula-Ali, Hyderabad, T.S.-500040.
Cell: 9347529078
Counsel for the Plaintiff No. 1, 2,3,4
**Date: 12.02.2025**

# ఫోటో గ్రాఫర్స్ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తా : సతీష్

కాప్రా,మేజర్ న్యూస్..ఫోటో గ్రాఫర్స్ అభ్యున్నతికి నిరంతరం కృాఎషి చేస్తానని ఫోకస్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు సతీష్ పేర్కొన్నారు.మంగళవారం కమలానగర్ లయన్స్ క్లబ్ భవనంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షుడిగా సతీష్,ప్రధాన కార్యదర్శి నరేష్,కోశాధికారిగా శివనారాయణ,ఉపాధ్యక్షుడిగా రాజు,సహాయకార్యదర్శిగా కన్నలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్స్ సంజీవ్,రమణశ్రీ,ప్రకాష్,మదన్ కుమార్,మధుసుధన్ రెడ్డి,రవికుమార్ గౌడ్,సాయికుమార్ గౌడ్,రమేష్,భానుచందర్,గంధమల్ల రాముగౌడ్,దశరథ్,హరి,రవి,సత్యం,మురళీ,యాదిరెడ్డి,ఆంజనేయులు,నాగరాజు,లోవేష్,యాకయ్య,గౌస్,రాజు,సుధాకర్ లు పాల్గొన్నారు.




# డా.ధూళిపాళకు 'ఉపాసన సమ్మాన్ పురస్కారం ప్రదానం

ముషీరాబాద్,మేజర్న్యూస్ : అవధాన ప్రాచార్య డా.ధూళిపాళ మహాదేవమణికి 'ఉపాసన సమ్మాన్ 2025' పురస్కారాన్ని ప్రదానం చేసారు.త్యాగరాయగానసభలో ఉపాసన సంస్థ ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది.సాహితీసమర్చన -శీర్షికన ఈ వేడుకను నిర్వహించారు.'బృహత్ శ్రీధరీయము' -పుస్తకావిష్కరణ నిర్వహించారు. విష్ణువు, శివుడు, అమ్మవారిని స్తుతిస్తూ అవధాని డా.ధూళిపాళ రాసిన 108 పద్యాల రచన ఇది. సినీగేయరచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సాహితీవేత్తలు-బంకుపల్లె రమేశ్శర్మ, పరిమి శ్రీరామనాథ్,మాపుడూరి సూర్యనారాయణమూర్తి,మరుమాముల దత్తాత్రేయశర్మ,మరుమాముల వెంకటరమణశర్మ, డా.బులుసు అపర్ణ, డా.తాతా సందీప్ శర్మ, కళావీఎస్ జనార్ధనమూర్తి(గానసభ అధ్యక్షులు) -అతిథులుగా పాల్గొన్నారు.సంస్థ కార్యదర్శి మహేశ్వరి,దివాకర్రావు ఆలూరు, సీతాపతిరావు ఓలేటి, ఆలూరి కళ్యాణి-ఉపాసన నిర్వాహకులు ఈ వేడుకను సమన్వయం చేసారు. సాహితీవేత్తలు మండపాక పార్వతీశ శాస్త్రి-ఉమాదేవి(మహేశ్వరి-కళ్యాణి ల తల్లిదండ్రులు)ల సంస్మరణలో ఈవేడుకలను నిర్వహించారు. ఉమాపార్వతీశ్వర సమర్చన నమస్కృతి(ఉ.పా.స.న) 2009 తరువాత ఈ సాహితీ సమర్చన'నిర్వహించారు.

### జాతీయ వేదికపై రాష్ట్రానికి ప్రాతినిథ్యం వహించనున్న మిసెస్ ఇండియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ 2025 విజేతలు




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : మిసెస్ ఇండియా తెలంగాణ 2025 గ్రాండ్ ఫినాలేను విజయవంతంగా నిర్వహించిన తర్వాత, ఈ సంవత్సరం చివర్లో జరగనున్న మిసెస్ ఇండియా 2025 జాతీయ వేదికపై రాష్ట్ర స్థాయి 11 మంది విజేతలు తెలంగాణకు మరియు ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహిస్తారని ప్రాంతీయ డైరెక్టర్ శ్రీమతి మమతా త్రివేది సంస్థ కార్యక్రమంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలియజేశారు.డాక్టర్ ర్షిమ కాండ్లికర్ మరియు డాక్టర్ పి. సీత సూపర్ క్లాసిక్ విభాగంలో (60 ఏళ్లు పైబడిన వారు) తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, మైత్రేయీ అమ్మూఎత, అర్చన కొనకంచి మరియు జె. శ్రుతి క్లాసిక్ విభాగంలో పాల్గొంటారు. శ్రీమతి కేటగిరీలో సుదీప్తా దాష్ మరియు మితాలీ అగర్వాల్ పాల్గొంటారు. డాక్టర్ ర్షిమ ఒక డెంటల్ సర్జన్, మైత్రేయీ ఒక పెద్ద లో మేనేజర్, డాక్టర్ సీత ప్రఖ్యాత దాత, అర్చన ఒక కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్, సుదీప్త ఫిట్నెస్ ట్రైనర్, మితాలీ కమ్యూనికేషన్స్ ఇంజనీర్ మరియు శ్రుతి ఒక గ్లోబల్ మ్యూజిక్ టీచర్.ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2017లో మిసెస్ ఇండియా మరియు మిసెస్ ఆసియా ఇంటర్నేషనల్ ప్రపంచ టైటిళ్లను గెలుచుకున్న శ్రీమతి త్రివేది తన విజేతల పట్ల తాను గర్వపడుతున్నానని మరియు వారు తెలంగాణకు కిరీటాన్ని గెలుచుకుంటారని, జాతీయ స్థాయిలో రాష్ట్రం గర్వపడేలా చేస్తారని నమ్మకంగా ఉన్నారని అన్నారు. ప్రతి మహిళ బాహ్యంగా అందంగా ఉంది, వివిధ సామాజిక కారణాలను సమర్థిస్తుంది.మిసెస్ ఇండియా తెలంగాణ గురించిమిసెస్ ఇండియా తెలంగాణ అనేది ఒక మహిళా సాధికారత కార్యక్రమం. వివాహిత మహిళలు తమను తాము తిరిగి కనుగొనడానికి, వారి ప్రతిభను ప్రదర్శించడానికి మరియు వారి పూర్తి సామర్థ్యాన్ని గ్రహించడానికి ఇది అతిపెద్ద వేదిక, ఇక్కడ ఎత్తు, బరువు, చర్మం రంగు మొదలైన శారీరక లక్షణాలు పట్టింపు లేదు. వయస్సు కేవలం ఒక సంఖ్య.ప్రతి స్త్రీ అందంగా ఉందని మరియు అందంగా అనిపించాలని మేము నమ్ముతాము. అందం మరియు వివాహిత మహిళల గురించి స్టీరియోటైప్లను మేము విచ్ఛిన్నం చేస్తాము. ఇతర మహిళలకు స్ఫూర్తినిచ్చే రోల్-మోడళ్ల కోసం మేము వెతుకుతున్నాము.వైద్యులు, ఇంజనీర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, అధికారులు, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్లు, వ్యవస్థాపకులు, కళాకారులు, ఉపాధ్యాయులు, కార్ రేసర్లు మరియు కబడ్డీ ఛాంపియన్ల వంటి క్రీడా ఔత్సాహికులు వంటి విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన మహిళలు, దయ మరియు గౌరవంతో ర్యాంప్పై నడుస్తారు. మిసెస్ ఇండియాలో భాగమైన మిసెస్ ఇండియా తెలంగాణ, జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహించడానికి దాని రాణులకు అవకాశాలను అందిస్తుంది.

# మాజీ సర్పంచ్ గుంజ వీర బ్రహ్మయ్యకు ఘన నివాళి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఒంగోలు మాజీ సర్పంచ్, ప్రముఖ కాంట్రాక్టర్ గుంజ వీర బ్రహ్మయ్య ఇటీవల అనారోగ్యంతో కన్ను మూశారు. సమాచారం అందుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మంగళవారం మౌలాలి డివిజన్ పరిధి లోని సాయినాథాపురంలోని మృాఎతుడి నివాసానికి వెళ్ళి, ఆయన చిత్రప టానికి వూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుమారు డు గుంజ వెంకట్రావును, మైనంపల్లి హన్మంత రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హెలెన్ కెల్లర్స్ కళాశాల వ్యవస్థాపకులు, ఛైర్మన్ ఉమర్ ఖాన్, కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, బి




కే శ్రీనివాస్,సతీష్ కుమార్, పోతుల వినోద్ యాదవ్, మంద భాస్కర్, పిట్టల నాగరాజు, వెంకటేష్, షకిల్, చంకు శ్రీనివాస్, రామచందర్, మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారులు కే. ఆద్య, దక్షిత శ్రీలకు అభినందనలు




నరేశ్,సుచిత్రల కుమార్తె కే.ఆద్య.అమెరికిడ్స్ స్కూల్లో రెండో తరగతి చదువుతుంది. నవీన్,జ్యోతిల కుమార్తె ఓ .దక్షిత శ్రీ.అమెరికిడ్స్ స్కూల్లో మూడోతరగతి చదవుతుంది. నృత్యగురువు వినీలారావు. ఎస్ ఎల్ బీ అకాడమీ (మధురానగర్ )లో ఈ చిన్నారులు నృత్యశిక్షణ తీసుకున్నారు. రవీంద్రభారతిలో జరిగిన అకాడమీ 19వ వార్షికోత్సవంలో ఆద్య, దక్షతశ్రీ చిన్నారుల చేసిన సంప్రదాయ నృత్యం విశేషంగా అలరిం చింది. సమ్మోహనపరిచింది. ఈ చిన్నారులకు సంస్థ మెమెంటోలను, సర్టిపికేట్స్ను ప్రదానం చేసి అభినందించింది **.-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్**

## ఘనంగా 'ఎస్ ఎల్ బీ కూచిపూడి కళానిలయం' 19వ వార్షికోత్సవం





ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : ఎస్ ఎల్ బీ కూచిపూడి కళానిలయం(మధురానగర్) 19వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. నృత్యగురువు వినీలారావు .సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ భాగవతులు సేతురాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రామదాసు తేజావత్ అడిసినల్ డీసీపీ ట్రాఫిక్(హైదరాబాద్), డా.మహ్మద్ రఫీ(కళా పత్రిక సంపాదకులు),విజయ్కుమార్(అధ్యక్షులు ,సిద్ధార్థ్ కల్చరల్ ఆడిటోరియం), దైవజ్ఞశర్మ సరస్వతీ ఉపాసకులు,సినీనటి డా.భద్రం అతిథులుగా హాజరయ్యారు.బాలల నృత్యాలు ప్రతిభావంతంగా సాగాయి. ఉదయం, సాయంత్రం రెండు సెషన్లుగా ఈ నృత్యవేడుకలు జరిగాయి. బాలలకు మెమెంటోలు, సర్టిపికేట్స్ ప్రదానం చేసారు.

## సందడిగా ..'అర్చన'వెంకటేశ్వరరావు సినీ సంగీత విభావరి..

ముషీరాబాద్,మేజర్న్యూస్ : అర్చన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పద్మశ్రీ ఘంటసాల వర్ధంతి సందర్భంగా త్యాగరాయగానసభలో ' ఆ స్వరం అజరామరం' శీర్షికన సినీసంగీత విభావరి జరిగింది. అర్చన వెంకటేశ్వరరావు గాయని సీహెచ్ లలిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. డీఏమిత్ర, డి.సీత,డా.సీహెచ్ త్రినాథరావు(సభాధ్యక్షత),వి.హరిశ్రీనివాస్(ముఖ్యఅతిథి), కే.రవీందర్రెడ్డి (విశిష్ట అతిథి)గా హాజరయ్యారు. అఖిల,రామలక్ష్మి, ఆర్.దమయంతి,శేఖర్, శోభన్-గాయనీ గాయకులు సినీగీతాలు మధురంగా ఆలపించారు. ఉదయ్కుమార్, శేఖరుడు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# రొయ్యల కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ రొయ్యల కృష్ణమూర్తి కుటుంబ సభ్యులను మంగళ వారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు మౌలాలిలోని మృతు డి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిబద్ధత గల మంచి కమ్యూనిస్టు నాయకుడు కృష్ణ మూర్తి అన్నారు. ప్రజల సమస్యల పరిష్కా రం కోసం నిరంతరం ఆయన తపన పడే వారని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం బాధాకరమని తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఆ రోజు తాను నగరంలో లేక పోవడంతో ఇక్కడికి రాలేక పోయాయని తెలిపారు. ధైర్యంగా ఉండాలని , ఎటువంటి సహాయం కావాలన్నా తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు. కృష్ణ మూర్తి కుమార్తె పేరు మీద 1 లక్ష రూపాయ లు డిపాజిట్ చేస్తానని ఆయన సతీమణి గిరిజకు ఈ సందర్భంగా మైనంపల్లి హన్మం తరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతు ల వినోద్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, షేక్ జాన్ బీ, భాగ్యారాణి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశ రథ్, మండల కార్యదర్శి టి.యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు, ఏ.అ శోక్, పి.సత్యనారాయణ, ఎస్ కే అజీజ్, ఎండి యూసుఫ్, ఆర్.వెంకటేష్, బి.యాద గిరి, బి.లింగం, జంగయ్య, ఎం.రామచంద్రం, టి.వెంకటేష్ గౌడ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలన్న, బత్తిని నర సింహాగౌడ్, జి.రమేష్ గౌడ్, చెరుకు సాంబ రాజు, ఏ.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# 13న మహబూబ్ కళాశాలలో యూత్ కన్వెన్షన్ ..



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద తొలి హైదరాబాద్ సందర్శనను గుర్తు ఈనెల 13న మహబూబ్ కళాశాలలోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో శ్రీ రామకృష్ణ మఠం వారితో కలిసి ' యూత్ కన్వెన్షన్ 'పేరిట

**మహబూబ్ కళాశాల నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షుడు పిఎల్.శ్రీనివాస్**

కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మహబూబ్ కళాశాల నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షుడు పిఎల్.శ్రీనివాస్ పేర్కొన్నారు. వివేకానందడు తొలిసారిగా హైదరాబాద్ సందర్శనలో భాగంగా తమ కళాశాను ఫిబ్రవరి 13 , 1893లో సందర్శించాడని అన్నారు. దీనికి గుర్తుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం హైదర్ గూడ, ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళాశాల ఉపాధ్యక్షులు నరేష్ యాదవ్ తో కలసి ఆయన మాట్లాడారు. స్వామి వివేకానంద, చికాగో మత సమ్మేళనానికి ముందుగా తమ కళాశను సందర్శించాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద చిత్రపటానికి వివిధ రంగాల ప్రముఖుల పూలమాలల అలంకరణలో భాగస్వామ్యం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొంటారని తెలిపారు. స్వామి ప్రభోదానందతో పాటు శ్రీ రామకృష్ణ మఠంలోని ఇతర సీనియర్ సన్యాసులు పాల్గొంటారని తెలిపారు.

## నెహ్రూ నగర్‌లో...ఆర్ సీసీ పైప్ లైన్ పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ లో రూ 14 లక్షల జిహెచ్ఎంసి నిధులతో నూతనంగా చేపట్టిన ఆర్ సీసీ పైప్ లైన్ పనులను మంగళవారం కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్క కాలనీని అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. మౌలాలి డివిజన్ సమగ్రాభివృద్ధి చేయడమే తనలక్ష్యమని కార్పొరేటర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్,కాలనీ ప్రెసిడెంట్ సుధాకర్, గోవిందమ్మ, సాధన, దినేష్, సంగం, మహేష్, రామకృష్ణ, శిరీష,సుజాత, మహేష్, వెంకటేష్, శేఖర్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## దోర్బల ప్రభాకర శర్మకు ముదిగంటి గోపాల రెడ్డి పురస్కారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ప్రముఖ సంస్కృత విద్వాంసులు, మహా మహోపాధ్యాయ డాక్టర్ దోర్బల ప్రభాకర శర్మకు 2025 సంవత్సరానికి వేదాలంకార డాక్టర్ ముదిగంటి గోపాల్ రెడ్డి పురస్కారం ప్రదానం చేయాలని తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్ణయించింది. ప్రపంచ మాతృభాషా దినోత్సవ సందర్భంగా ఈనెల 21వ తేదీ సాయంత్రం పరిషత్తు లోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగే సభలో ప్రభాకర శర్మకు పురస్కారాన్ని అందచేయనున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు.సంస్కృత అకాడమీ సంచాలకులు డాక్టర్ పెన్నా మధుసూదన్ ,పురస్కారం కోసం నిధిని నెలకొల్పిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ ముదిగంటి సుజాతా రెడ్డి అతిధులుగా పాల్గొంటారని అన్నారు.పురస్కారం కింద 25 వేల రూపాయల నగదు జ్ఞాపక,శాలువాతో సత్కరించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

# అభినందన...



ముషీరాబాద్ / రవీంద్రభారతి మేజర్ న్యూస్ : సౌమిత్ మీడియా, మోర్ద్ ఫౌండేషన్ ఆధ్వర్యములో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ టాలెంట్ అవార్డ్స్ 2025 కార్యక్రమం స్థానిక పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయము ఆవరణ లో ఎన్టీఆర్ ఆడిటోరియం లో సినీ అభిమాన సమక్షంలో, వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమములో కళా రత్న కసుకుర్తి కృష్ణయ్య నటించిన షార్ట్ ఫిల్మ్ " ఇట్లు మీ నాయన " లో అద్భుతముగ తండ్రి ప్రేమ కొడుకు పట్ల చూపిన ప్రేమ ఎంతో అద్భుతము చివరికి తన ప్రాణాన్ని కూడా లెక్క చేయక కొడుకుని కాపాడుకున్న ఓ గొప్ప తండ్రి కథ, తద్వారా ప్రేక్షకుల హృదయాలలో ఉద్వేగ భరిత మైన కన్నీటి చిత్రం, ఈ చిత్రానికి ది బెస్ట్ మూవీ అవార్డు, ఇంకో షార్ట్ ఫిల్మ్ దృఢ సంకల్పం కూడా నటించి రెండో అవార్డు" ది బెస్ట్ అవార్నెస్ " స్టాప్ డ్రగ్స్ అనే సారాంశము.అవార్డు ఇదే వేదిక మీద రెండు అవార్డ్స్ దక్కించు కోవటము ఎంతో గర్వ కారణము గా ఉందని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ టాలెంట్ అవార్డ్స్ 2025 అభినందించారు, అదేవిధముగా ఈ రెండు అవార్డ్స్ ఒకే వేదిక పై ఒకే సారి విజేతగాఇంతటి ప్రతిష్టాత్మక మైన అవార్డ్స్ ను దక్కించుకోవటము చాలా సంతోషముగా ఉందని నటుడు కళారత్న కసుకుర్తి కృష్ణయ్య ఉందన్నారు, షార్ట్ ఫిల్మ్స్ కళాకారులకు ఇలాంటి అవార్డ్స్ ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని, సంతోషము వ్యక్త పరిచారు.ఇంతటి భారీ కార్యకమాన్ని చేపట్టిన సౌమిత్ మీడియా అధినేత డాక్టర్. కృష్ణ వంశీ ని, మోర్ద్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాసన్ మరియు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ టాలెంట్ అవార్డ్స్ 2025, నిర్వహిస్తున్న కార్యనిర్వాహకులకు మరియు పనీంద్ర ప్రసాద్, ఆర్గనైజయింగ్ సెక్రటరీ గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ విజేత

## జీవీపీ పాయింట్ వద్ద సీసీ కెమెరా, మైక్ ఏర్పాటు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ కాలనీలో బహిరంగ చెత్త వేయు (జీవీపీ) ప్రాంతంలో మంగళవారం నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరా, మైక్ ను స్థానిక కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 45 సంవత్సరాల నుండి ఉన్నటువంటి జీవీపీ (బహిరంగంగా చెత్త వేసే) పాయింట్ ను అనేక రకాలుగా అనేక మంది అధికారు లు ప్రయత్నాలు చేసినా కానీ, పూర్తిగా నిర్మూ లించ లేక పోయారని తెలిపారు. స్వచ్ఛ సర్వే క్షణ్ 2024 లో భాగంగా వినూత్న పద్ధతుల ద్వారా సీసీ కెమెరా నిఘాతో మైక్ అనౌన్స్ మెంట్ హెచ్చరిక ద్వారా బహిరంగంగా చెత్త వేయడాన్ని నివారించామన్నారు. ఇక నుంచి ప్రతి ఒక్కరూ తమ ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే అందివ్వాలని, బహిరంగ ప్రదేశాలలో ఓపెన్ ప్లాట్లలో చెత్త వేయరాదని విజ్ఞప్తి చేశారు. ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులకు మాత్రమే అందించి, ప్రతినెల స్వచ్ఛ టిప్పర్ డ్రైవర్ కు 100 రూపాయలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబు, సత్యనారాయణ, మల్కాజిగిరి సర్కిల్ ఉప వైద్యాధికారిణి డాక్టర్ కె.మంజుల,శానిటరి సూపర్వైజర్, సిహెచ్ శ్రీని వాస్, ఎస్ఎఫ్ఏ శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ సంబరాలు



నల్లకుంట, మేజర్ న్యూస్: దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భాజపా ఘనవిజయం సాధించిన సందర్భముగా భాజపా శ్రేణులు, అభిమానులు ఆనందోత్సాహాలతో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 301 ప్రధాన సలహాదారుడు, పి ఆర్ ఓ రామలింగేశ్వరరావు ( ఆర్.ఎస్,ఎస్) ఆధ్వర్యంలో సుందరయ్య పార్క్ ప్రాంగణంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ రవి చారి ముఖ్యఅతిథిగా విచ్చేసి పలువురికి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంటర్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, రామ్ నగర్ డివిజన్ భాజపా కార్యదర్శి పి ఉపేంద్ర, ప్రసిద్ధ చార్టెడ్ అకౌంటెంట్ రామాంజనేయులు, అడ్వకేట్ వెంకటసుబ్బయ్య, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విజయ్ కుమార్, రామకృష్ణ, అంజయ్య, రమేష్ రెడ్డి పెద్ద సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితుల ఐక్యత కోసం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : వర్గీకరణ సమస్య ను కేంద్రం పరిష్కరించడం పట్ల బంధు సొసైటీ హర్షం వ్యక్తం చేసింది.ఇకనైనా మాల మాదిగలు కలసి స్నేహ భావంతో ఉండాలని దళిత నేతలు కోరారు.ఎస్ వీ కే లో సంఘీభావ సభ జరిగింది.అసెంబ్లీ వర్గీకరణకు ఆమోదం తెల్పడం అభినందనీయమని సీఎం కు అభినందనలు తెలిపారు భరత్ భోషన్ మల్లెల వీరాస్వామి దయానంద్ పాస్వాన్ లావణ్య బాకారం గండీ క్రి ష్ణ రాజ మౌళి స్వామి పాల్గొన్నారు.

# త్వరలోనే వనస్థలిపురం ఈస్ట్ కాలనీల వాసుల యు టర్న్ సమస్యకు పరిష్కారం

## కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని హై కోర్ట్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో వనస్థలిపురం ఈస్ట్ కాలనీస్ జాయింట్ యాక్షన్ కమిటి సభ్యుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి హాజరై ఎల్బీనగర్ నుండి మల్కాపూర్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా హయత్‌నగర్ డివిజన్ ప్రజలకు గత కొంత కాలంగా యు టర్న్ సమస్య ఏర్పడుతుందని ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని మరి కొద్ది రోజుల్లోనే యు టర్న్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అదే విధంగా రోడ్డు విస్తరణ వల్ల జాతీయ రహదారికి ఆనుకొని అనేకమైన కాలనీలు ఉండడంతో రోడ్డు దాటడానికి ప్రజలకు ప్రమాదకరంగా మారిందని, డివిజన్‌లోని పలు చోట్ల జాతీయ రహదారిపై ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లకు కూడా ప్రతిపాదనలు పంపడం జరిగిందని, బైపాస్ రోడ్డు, కాలనీ ప్రధాన రోడ్డు మార్గాల కనెక్టివిటీకి కూడా అధికారులతో మాట్లాడినట్లు కార్పోరేటర్ తెలిపారు. వర్షాకాలంలో కమలానగర్ వాసుల వరద నీటి సమస్యను కూడా జోనల్ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లామని, వారే స్వయంగా సమస్యను పరిశీలించి త్వరలోనే నిదులు మంజూరు చేయడానికి సానుకూలంగా స్పందించారని తెలిపారు. బి.డి.ఎల్ కాలనీలో సిసి రోడ్ల రిస్టోరేషన్, శారదానగర్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణమునకు కూడా ఎస్టిమేషన్ రూపొందించబడిందని, జిహెచ్‌ఎమ్‌సిలో నిధుల కొరత వల్ల అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతుందన్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మెరుగైన పాలన అందించే విధంగా గత నాలుగు సంవత్సరాలుగా పని చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో కూడా నిత్యం ప్రజల మధ్య ఉంటూ డివిజన్‌లోని ప్రతి కాలనీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటి అధ్యక్షులు దీపావళి శ్రావణ్‌కుమార్, కార్యదర్శి గుత్తా లక్ష్మారెడ్డి, కోశాధికారి బదం శ్రీనివాస్, కె.ఎల్.ఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం పార్క్‌లలో పర్యటించిన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి

- పార్కులలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి
- హెచ్‌ఎమ్‌డిఏ పార్క్ అభివృద్ధికి 60 లక్షలు మంజూరు
- త్వరలో పనులు ప్రారంభమవుతాయన్న కార్పోరేటర్ రాగుల

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ బ్యాక్ సైడ్ ఉన్న హెచ్‌ఎమ్‌డిఏ పార్కును మంగళవారం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. పార్కు అభివృద్ధికి 60 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించామని, రెండు, మూడురోజులలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా కార్పోరేటర్ వాకర్స్‌కు తెలిపారు. పార్కులో సిసి కెమెరాలు, వాచ్‌మెన్ ఏర్పాటు, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా అభ్యుదయనగర్ కాలనీలోని పార్క్‌లో కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు కార్పోరేటర్ తెలిపారు. అక్కడ కూడా సిసి కెమెరాలు, టాయ్‌లెట్స్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎమ్‌డిఏ అధికారి రంజిత్, కాలనీల వాసులు సాయికిరణ్‌గౌడ్, రామ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, యోగా గురువు అల్లాడి పరమేశ్వర్, అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ వార్షికోత్సవం, జాతర వేడుకలకు ఆహ్వానం



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ దాసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి వారి 3వ వార్షికోత్సవం, జాతర వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్ ను ముఖ్య అతిథిగా విచ్చేయాలని దేవస్థాన కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బెంబడి బుచ్చిరెడ్డి, జంగం శివ పంతులు, అశోక్, వంశీ,బాబీ, రాజు, సూర్య చంద్ర రావు సూర్య రిపోర్టర్, గోపాల్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ వార్షికోత్సవ వేడుకలకు భూపతిరెడ్డికి ఆహ్వానం

దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ దాసాంజనేయ స్వామి సహిత మల్లికార్జున స్వామి వారి 3వ వార్షికోత్సవం వేడుకలు, జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు మంగళవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బెంబడి బుచ్చిరెడ్డి, జంగం శివ పంతులు, అశోక్, వంశీ, బాబీ, రాజు, సూర్య చంద్ర రావు సూర్య రిపోర్టర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బంజారాల సమాజాభివృాఎద్ధికి కృాఎషి చేసిన సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం డబుల్ బెడ్ రూమ్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మూడవత్ గోపాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. బంజారా ఆరాధ్య దైవం శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి సందర్భంగా వారి ఆధ్వర్యంలో మహా భోగ్ బండార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బంజారా పూజారి ఎస్పీ నాయక్ మహారాజ్, పాండు నాయక్, తుకారం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప అవధాని




మహాదేవమణి శతకం శ్రీధరీయం సభలో ప్రంగిస్తున్న సినీ కవి జొన్నవిత్తుల. ఈ వేడుక త్యాగరాయగానసభలో ఉపాసన సంస్థ నిర్వహించింది. గొప్ప అవధాని మహా దేవమణి అని జొన్నవిత్తుల కీర్తించారు: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండవల్సిన అవసరం ఎంతో ఉంది–డి.ఆర్.ఓ. వెంకటాచారి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిగారి సూచనల మేరకు జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం సురక్షిత ఇంటర్నేట్ దినోత్సంంను పురస్కరించుకుని "సైబర్ నేరాలు–సుక్షితమైన ఇంటర్నేట్ వినియోగం" అనే అంశంపై ఎన్.ఐ.సి. అధికారి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు,సిబ్బంది సైబర్ నేరాలు,సురక్షితమైన ఇంటర్నేట్ వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. తదుపరి ఐ.టి. విభాగం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, వివిధ సెక్షనన్ల సూపరింటెండెంట్‌లు,సిబ్బంది ఐ.టి. టీమ్ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్ నేషనల్ మాస్టర్ ప్లేయర్స్ టేబుల్ టెన్నిస్ విజేతలకు డిప్యూటీ మేయర్ ఘన సన్మానం




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం, లాలాపేట్లో వెటరన్స్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ (వి టి టి ఏ) ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. జనవరి 2025లో ముంబైలోని అంధేరి వద్ద ఐఎంపిటిటిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ నేషనల్ మాస్టర్ ప్లేయర్స్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్లో విజయం సాధించి మెడల్స్ గెలుచుకున్న ప్లేయర్లను ఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, విజేత ప్లేయర్లకు అభినందనలు తెలియజేస్తూ, వారి కృాఎషిని ప్రశంసించారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో దేశానికి పేరు తెచ్చిన ఈ విజేతలు మరింత ఉన్నత శిఖరాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్లేయర్ల కృాఎషి, పట్టుదల యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో పలువురు క్రీడా అభిమానులు, సంఘ సభ్యులు, మరియు ప్రముఖులు హాజరయ్యారు.

# వరల్డ్ కప్ సాధించడమే నా లక్ష్యం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : వరల్డ్ కప్ సాధించడమే నా లక్ష్యం అని, నాకు క్రికెటర్ మిథాలి రాజ్ ఇన్స్పిరేషన్ అని అండర్ 19 టీ20 క్రికెటర్ గొంగిడి త్రిష తెలిపారు. అండర్ 19 టీ 20 ప్రపంచ కప్ -2025 లో పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబర్చిన జీ త్రిషను ఏఆర్కే గ్రూప్ ఘనంగా సత్కరించింది. మంగళవారం హయత్ ప్లేస్ లో త్రిషకు సత్కార వేడుక నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుల్లెల గోపీచంద్, ఇండియా మాజీ చీఫ్ సెలక్టర్ ఎంఎస్కే ప్రసాద్, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజేశ్వర్ తివారీ, మాజీ జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, ఏఆర్కే గ్రూప్ ఎండీ గుమ్మి రామ్ రెడ్డి, వెంకట విష్ణు రాజు, శ్రీ విష్ణు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథుల సమక్షంలో ఏఆర్కే గ్రూప్ ఎండీ. గుమ్మి రామ్ రెడ్డి క్రికెటర్ త్రిషను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అండర్ -19 ప్రపంచ కప్ 2025లో త్రిష సాధించిన విజయం పట్ల తమ సంతోషం వ్యక్తం చేస్తూ, గత 6 సంవత్సరాలుగా తాము ఆమె ప్రయాణంలో భాగస్వామ్య మయ్యామన్నారు. ఆమె ఆట పట్ల దృఢ సంకల్పం దృష్టి కేంద్రీకరించిందని పేర్కొన్నారు. లెక్కలేనంత మంది యువ అథ్లెట్లకు ఆమె ఒక ప్రేరణ అని తెలిపారు. అండర్ -19 టీ 20 ప్రపంచ కప్లో భారతదేశానికి విజయానికి ఆమె చేసిన కృషి ఏఆర్కే గ్రూప్లో తాము అనుసరించే విలువలకు ఉదాహరణగా నిలుస్తాయని తెలిపారు. ఆమె విజయాలకు మద్దతు ఇవ్వడం, వేడుక జరుపుకోవడం గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. త్రిష ప్రసంగిస్తూ.. ఏఆర్కే గ్రూప్ నిరంతర మద్దతు ప్రోత్సాహానికి తన కృతజ్ఞతలు తెలిపింది. తన పై నమ్మకం ఉంచి, తన ప్రయాణానికి తోడ్పాటు అందించినందుకు ఏఆర్కే గ్రూప్కు తాను చాలా కృతజ్ఞతురాలునని ఆమె పేర్కొన్నారు. రామి రెడ్డి అనేక సమావేశాలలో నన్ను చాలా ప్రేరేపించారు. ఈ గుర్తింపు తనను మరింత కష్టపడి పని చేయడానికి తన దేశాన్ని గర్వపడేలా చేయడానికి తన వంతు తోడ్పాటు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## శేరిలింగంపల్లి జోన్‌లో పర్యటించిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి

### సుందరీకరణ పనులను వేగవంతం చేయాలి : కమిషనర్ ఇలంబర్తి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ట్రాఫిక్ సీపీ జోయల్ డేవిడ్, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని ఐఐటీ జంక్షన్, గచ్చిబౌలి జంక్షన్, రాడిసన్ జంక్షన్ల వద్ద చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి, సుందరీకరణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఐఐటీ జంక్షన్ వద్ద కొత్తగా నిర్మించబోయే ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కూడళ్ల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కమిషనర్కు వివరించారు. ఈ సందర్భంగా బల్దియా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ కూడళ్ల సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. పెరుగుతున్న ట్రాఫిక్కు అనుగుణంగా కూడళ్లను అభివృద్ధి చేసి.. వాహనాలు సులువుగా ముందుకు సాగేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగనిరీతిలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఐఐటీ జంక్షన్లో చేపట్టనున్న ఫ్లైఓవర్, అండర్ పాస్ నిర్మాణాలకు ఆస్తుల సేకరణ, ట్రాఫిక్ ఇతర అంశాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐటీ పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్లో రహదారుల విస్తరణ, కూడళ్ల సుందరీకరణ మరింత సౌకర్యాన్ని కలిగించేలా చూడాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ఏఎస్సిఇ అంతర్జాతీయ సదస్సులో ప్రతిభ కనబరిచిన తెలంగాణ విద్యార్థి



కూకట్‌పల్లి, మేజర్‌న్యూస్ : మహీంద్రా యూనివర్సిటీ విద్యార్థి సుస్థిర స్మార్ట్ నగరాలపై అంతర్జాతీయ కాన్ఫరెన్స్లో ఉత్తమ పేపర్ ప్రజెంటేషన్ బహుమతిని గెలుచుకున్నాడు - సీఐఎస్ఎస్సీ - 2025. అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ (ఏఎస్సీఇ) భాగస్వామ్యంతో సివిల్ ఇంజనీరింగ్ వ్యవస్థాపక కార్యక్రమానికి ప్రసిద్ధి చెందిన పంజాబ్ ఇంజనీరింగ్ కళాశాల (పీఇసీ), సస్టైనబుల్ స్మార్ట్ సిటీస్ (సీఐఎస్ఎస్ - 2025 ) కోసం సవాళ్లు, ఆవిష్కరణలపై వార్షిక అంతర్జాతీయ సదస్సును ఇటీవల నిర్వహించింది. ఫిబ్రవరి 7-9 వరకు చండీగఢ్లోని నోవాటెల్ హోటల్లో జరిగిన ఈ సదస్సులో స్థిరమైన పట్టణాభివృద్ధికి అత్యాధునిక పరిష్కారాలను చర్చించేందుకు ప్రపంచ నిపుణులు, పరిశోధకులు మరియు విధాన నిర్ణేతలు అందరూ ఒకచోట సమావేశమయ్యారు. మూడు రోజుల ఈవెంట్లో విభిన్నమైన సాంకేతిక ప్రదర్శనలు పోస్టర్ సెషన్లు ఉన్నాయి. స్థిరమైన స్మార్ట్ సిటీలను నిర్మించడంలో కీలకమైన బహుముఖ సవాళ్లు, ఆవిష్కరణలపై దృష్టి సారించింది. మరింత స్థితిస్థాపకంగా పర్యావరణ స్పృహతో కూడిన పట్టణ వాతావరణాలను సృష్టించడం కోసం పాల్గొనేవారు సజీవ చర్చలు, అంతర్దృష్టులు మరియు ఉత్తమ అభ్యాసాలను పంచుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 296 మంది విద్యార్థులు పాల్గొన్న అత్యంత పోటీతత్వంతో కూడిన విద్యార్థి పేపర్ ప్రెజెంటేషన్ పోటీ ఈ సదస్సులో ముఖ్యాంశం. రాహుల్ సోడాదసి, మహీంద్రా విశ్వవిద్యాలయం నుండి ఏం. టెక్ విద్యార్థి, ఐ-ట్రాకర్ని ఉపయోగించి ద్విచక్రవాహనాలలో డ్రైవర్ డిస్ట్రక్షన్లను అర్థం చేసుకోవడం అనే తన తెలివైన పేపర్తో బెస్ట్ పేపర్ అవార్డును గెలుచుకున్నాడు. సోడాదసి రాహుల్ ప్రాజెక్ట్, సి. శామ్యూల్ పీటర్ (పరిశోధక పండితుడు)తో సహ-రచయిత మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డా. సలాది ఎస్.వీ సుబ్బారావు మార్గనిర్దేశం చేశారు. ద్విచక్ర వాహన చోదకుల పరధ్యానం యొక్క క్లిష్టమైన సమస్యను ప్రస్తావిస్తుంది. ఐ-ట్రాకింగ్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా, పరిశోధన ఈ పరధ్యానాలను బాగా అర్థం చేసుకోవడం మరియు తగ్గించడం, చివరికి ద్విచక్ర వాహన ప్రయాణికులకు రహదారి భద్రతను మెరుగుపరచడం మరియు ప్రమాదాలను తగ్గించడం ద్వారా మరింత స్థిరమైన సమాజ వాతావరణానికి దోహదం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మహీంద్రా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. సలాది సుబ్బారావు రాహుల్, శామ్యూల్ల ఘనత పట్ల తన గర్వాన్ని వ్యక్తం చేశారు. ఈ అవార్డు మా విద్యార్థి యొక్క ప్రతిభ, అంకితభావం వినూత్న స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది అని అతను చెప్పాడు. మహీంద్రా విశ్వ విద్యాలయంలో సృజనాత్మకత, సమస్య పరిష్కారాన్ని ప్రోత్సహించే వ్యవస్థాపక వాతావరణాన్ని పెంపొందించడానికి మేము అంకితభావంతో ఉన్నామని స్పష్టం చేశారు. ఈ గౌరవనీయమైన ప్రపంచ వేదికపై మా బృందాలు సాధించిన విజయం విద్యలో శ్రేష్ఠత ఆవిష్కరణల పట్ల మా అచంచలమైన నిబద్ధతను హైలైట్ చేస్తుంది. ఈ సదస్సు సోడాదసి రాహుల్ వంటి విద్యార్థులకు తమ పరిశోధనలను ప్రదర్శించడానికి మరియు స్థిరమైన పట్టణాభివృద్ధిపై ప్రపంచ సంభాషణకు సహకరించడానికి విలువైన వేదికను ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు.

## పాఠశాలల్లో సమగ్ర ఆరోగ్య విద్య కార్యక్రమం కోసం ప్రచారం చేస్తోన్న భారతదేశ యునెస్కో చైర్ ప్రతినిధి

హైదరాబాద్, మేజర్ న్యూస్: 2047 నాటికి వికసిత్ భారత్ దార్శనికతను సాధించాలంటే భవిష్యత్ తరాల ఆరోగ్యం మరియు శ్రేయస్సు పట్ల జాతీయ నిబద్ధత అవసరం. వ్యాధులను నివారించడం ద్వారా మన ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడం మన అత్యున్నత ప్రాధాన్యతలలో ఒకటిగా ఉండాలి.

గ్లోబల్ హెల్త్ %డ% ఎడ్యుకేషన్ కోసం భారతదేశ యునెస్కో చైర్ ప్రతినిధి డాక్టర్ రాహుల్ మెహ్రా, తెలంగాణపై దృష్టి సారించిన వెబ్‌నార్ సందర్భంగా పాఠశాలల్లో ఆరోగ్య విద్యను ఒక ప్రధాన అంశంగా ప్రవేశపెట్టడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. "ఆరోగ్య విద్యలో శారీరక, మానసిక మరియు సామాజిక ఆరోగ్య ప్రవర్తనలను మెరుగుపరచడంపై తరగతులు ఉండాలిబీ ఆరోగ్య జ్ఞానం మాత్రమే కాదు" అని ఆయన నొక్కి చెప్పారు. పిల్లలు పాఠశాలలో నేర్చుకునే ఆరోగ్యకరమైన అలవాట్లను వారి జీవితాంతం అనుసస్తారన్నారు. తరంగ్ హెల్త్ అలయన్స్ మరియు ఫిజీహ్ (విద్య, పర్యావరణం, ఆరోగ్యం %డ% వ్యవసాయంపై భారతీయ జర్నలిస్టుల ఫోరం) నిర్వహించిన ఈ సెషన్ పాఠశాలల్లో ఆరోగ్య విద్య యొక్క ఆవశ్యకతను వెల్లడించింది. ఈ విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ఆరోగ్య సెమినార్లు నిర్వహించాల్సిన అవసరాన్ని కూడా ఇది తెలిపింది.

జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం (ఎన్సీఎఫ్ )లో "శారీరక విద్య %డ% శ్రేయస్సు" తప్పనిసరి అంశంగా చేర్చబడినప్పటికీ, ఇది శారీరక శ్రమ/క్రీడలు మరియు యోగాను మాత్రమే కవర్ చేస్తుందని డాక్టర్ మెహ్రా ఎత్తి చూపారు. పిల్లలు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను అభివృద్ధి చేయడంలో తల్లిదండ్రుల కీలక పాత్రను కూడా నొక్కి చెప్పారు. "జీవితాంతం ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడంలో తల్లిదండ్రులు ముఖ్యమైన భాగస్వాములు" అని డాక్టర్ మెహ్రా అన్నారు.

తెలంగాణ తమ ఆరోగ్య కార్యక్రమాలలో గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్, రక్తహీనత, కౌమార దశ మానసిక ఆరోగ్యం మరియు కొన్ని అంటు వ్యాధులు వంటి సవాళ్లు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. సమగ్ర పాఠశాల ఆరోగ్య కార్యక్రమాన్ని అభివృద్ధి చేయాలని తెలంగాణ స్టేట్ కి డాక్టర్ మెహ్రా పిలుపునిచ్చారు.

## క్రెడిట్ అవేర్‌నెస్‌తో 50 మిలియన్ల మందికి ప్రయోజనం

**- ఇది భారత్‌లో అతిపెద్ద ఉచిత క్రెడిట్ అవగాహన**

**- పైసాబజార్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో నవీన్ కుక్రేజా**

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో అతిపెద్ద డిజిటల్ కన్స్యూమర్ క్రెడిట్ మార్కెట్‌ప్లేస్ పైసాబజార్ ఉచిత క్రెడిట్ స్కోర్ సర్వీస్ ద్వారా యాబై మిలియన్లకు పైగా వినియోగదారులు ప్రయోజనం పొందారని పైసాబజార్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో నవీన్ కుక్రేజా తెలిపారు. ఇది భారతదేశంలో అతిపెద్ద ఉచిత క్రెడిట్ అవగాహన కార్యక్రమంగా నిలిచిందన్నారు. గత దశాబ్ద కాలంగా క్రెడిట్ అవగాహనను పెంపొందించడం, ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం పైసాబజార్ చేస్తున్న నిరంతర కృషికి నిదర్శనమన్నారు. 2017లో ప్రారంభించిన ఉచిత క్రెడిట్ స్కోర్ సర్వీస్ జీవితకాలం ఉచితంగా అందుబాటులో ఉంటుందన్నారు. ఏడు భాషల్లో పలు క్రెడిట్ బ్యూరోల నుంచి స్కోర్‌ను పొందే అవకాశాన్ని వినియోగదారులకు కల్పిస్తుందని తెలిపారు. క్రెడిట్ స్కోర్‌ను సులభంగా యాక్సెస్ చేయడం, ట్రాక్ చేయడం మాత్రమే కాకుండా, క్రెడిట్ హెల్త్‌ను మెరుగుపరచుకోవడానికి అవగాహన కల్పించడం కూడా కంపెనీ ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. మా అంచనా ప్రకారం.. భారతదేశంలో క్రెడిట్ స్కోర్ ఉన్న మొత్తం వినియోగదారుల్లో 16 శాతం మంది తమ ఉచిత క్రెడిట్ స్కోర్‌ను పైసాబజార్ ద్వారా తనిఖీ చేసుకున్నారన్నారు. మా క్రెడిట్ స్కోర్ ఉత్పత్తి విస్తృత స్థాయికి చేరడం గర్వంగా ఉందన్నారు. %ఎ%మా క్రెడిట్ అవగాహన కార్యక్రమం ద్వారా 10.2 మిలియన్ వినియోగదారులు తమ క్రెడిట్ స్కోర్‌ను ఆరు నెలల్లో గణనీయంగా మెరుగుపరచుకోగలిగారని తెలిపారు. దాదాపు 59 శాతం వినియోగదారులు తమ స్కోర్ తనిఖీ చేసిన తర్వాత కనీసం ఒక రుణ ఉత్పత్తిని తీసుకున్నారన్నారు. 18 మిలియన్లకు పైగా వినియోగదారులు, తమ క్రెడిట్ రిపోర్ట్‌లో డీపీడీ ఉంటే, అప్పులను తీరుస్తూ, తమ రుణ పరిస్థితిని మెరుగుపరచుకున్నారన్నారు. సాంకేతికత, విశ్లేషణ సామర్థ్యాలను వినియోగించి స్కోర్ ప్రిడిక్టర్ను పరిచయం చేశామన్నారు. ఇది వినియోగదారులకు క్రెడిట్ను అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందన్నారు. పీబీ అసిస్ట్, ఒక ఏఐ ఆధారిత చాట్‌బాట్, ఇది విశ్లేషణలు, వ్యక్తిగత సిఫార్సులు అందిస్తుందని తెలిపారు. భారతదేశంలోని ప్రతి ఆరు కుటుంబాలలో ఒక కుటుంబానికి పైసాబజార్ సేవలు చేరాయన్నారు. ఇది భారతదేశం అంతటా క్రెడిట్ అవగాహన పెంపొందించడంలో పైసాబజార్ కీలక పాత్ర పోషిస్తున్నదని ఇది స్పష్టం చేస్తుందన్నారు.

## పాటలు



అర్చన కల్చరల్ అసోసియేషన్ పాటల విభావరి లో పాల్గొన్న గాయకుడు అర్చన వెంకటేశ్వర్ రావు తదితరులు :

**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# పారిశుద్ధ్యం, దోమల నిర్మూలన'పై అవగాహన




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి.రాజు ఆదేశాల మేరకు పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఆనందబాగ్ చౌరస్తా, న్యూ విద్యానగర్ కాలనీలలో 'పారిశుధ్యం, దోమల నిర్మూలన'పై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ..దోమల బెడద అధికంగా ఉం దని అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. అందుకే మీ ఇంటిలో నిరుపయోగంగా పాత డబ్బాలు, టైర్లు, కూలర్లు, కొబ్బరి బోండాలు ఉన్నట్లయితే వాటిని తొలగించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. బహిరంగంగా చెత్త వేయరాదని, అతి క్రమించిన వారికి రూ 1000 జరిమానా కూడా విధిస్తారని తెలి పారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ ఉపవైద్యాధికారిణి డాక్టర్ కె.మంజుల మాట్లా డుతూ..నివాస ప్రాంతాలలో బహిరంగంగా చెత్త వేయరాదని, జిహెచ్ఎంసి వారు ఏర్పా టు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్ కు తమ



ఇంటి లోని చెత్తను ఇవ్వాలని కోరారు.స్వచ్ఛ ఆటో టిప్పర్ కు ప్రతినెల రూ 100 ఇవ్వాలని స్థానికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్ సిహెచ్ శ్రీనివాస్, ఎంటమాలజిస్ట్ వనజ ఎస్ఎఫ్ఏలు గోవిందమ్మ, బాలమణి, గిరి తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ సంఘం సభ్యులు సమన్వయంతో ముందుకు సాగాలి : కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సంక్షేమ సంఘం సభ్యులు సమన్వయంతో పనిచేసుకుంటూ సంఘం అభివృాఎద్ధికి కృాఎషి చేయాలని కె.యం.ప్రతాప్ సూచించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గార్డెన్ బస్తీలో జరిగినటువంటి సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షునిగా గెలుపొందినటువంటి ఉప్పల హరి వేణుగోపాల్, బస్తీ వాసులతో కలిసి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, బస్తీ అభివృాఎద్ధికి సహకరించాలని కోరారు. ప్రతాప్ మాట్లాడుతూ నూతన అధ్యక్ష, కార్యవర్గానికి శుభాకాంక్షలను తెలియజేశారు. బస్తీ అభివృాఎద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.

# కార్పొరేటర్‌గా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న గంగాధర్ రెడ్డి

## ఘనంగా సన్మానించిన గచ్చిబౌలి డివిజన్ బిజెపి నాయకులు,కాలనీల ప్రజలు,మహిళలు,అభిమానులు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ను కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అభివృాఎద్ధి పథంలో నడిపిస్తానని స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్గా గెలిచి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్టీఆర్ నగర్లోని కార్పొరేటర్ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్కు చెందిన పలువురు సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు గంగాధర్ రెడ్డిని కలసి శాలువాతో సత్కరించి, బొకేలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత నాలుగేళ్లలో జీహెచ్ఎంసీ నుండి రూ.107 కోట్లతో, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ నుండి రూ. 44 కోట్లతో అభివృాఎద్ధి పనులు పూర్తి చేశామని, తాను గెలిచినప్పటి నుండి సిసి రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, చెరువుల సుందరీకరణ, అంతర్గత రోడ్లు, పార్కుల అభివృాఎద్ధి, మోడరన్ డ్రైనేజ్ వ్యవస్థల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఫ్లైఓవర్లు, రహదారి విస్తరణ పనులు చేపట్టాలమని, గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు కొత్త ఫ్లైఓవర్, రోడ్ విస్తరణ పనులు ప్రారంభించామని, నానక్ రామ్ గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు ప్రత్యేక రహదారి అభివృాఎద్ధి చేశామని తెలిపారు.స్మార్ట్ డివిజన్ గా అభివృాఎద్ధి చేస్తున్నామని, స్మార్ట్ స్ట్రీట్ లైటింగ్, సిసి కెమెరాలు, రోడ్లపై సాంకేతిక ఆధారిత ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలు ఏ సమస్యలను తన దృాఎష్టికి తీసుకువచ్చినా తక్షణమే



అధికారులతో సమన్వయం చేసి పరిష్కారం కోసం కృాఎషి చేస్తున్నామని గంగాధర్ రెడ్డి తెలిపారు. ప్రజలు నమ్మకంతో తనను గెలిపించినందుకు గంగాధర్ రెడ్డి కృాఎతజ్ఞతలు తెలుపుతూ, గచ్చిబౌలి డివిజన్ను మరింత అభివృా ఎద్ధి చేసి, అత్యాధునిక సౌకర్యాలతో ఆదర్శవంతమైన డివిజన్గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు, బస్తి వాసులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రయోజనాలకోసం అర్హతలేని నకిలీ వైద్యుల్ని ప్రొత్సహిస్తే రాష్ట్రంలో ఆరోగ్య సంక్షోభం : ఐఎంఏ అసోసియేషన్




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్: రాజకీయ ప్రయోజనాలకోసం అర్హతలేని నకిలీ వైద్యులను ప్రొత్సహిస్తే, రాష్ట్రంలో ఆరోగ్య సంక్షోభానికి దారితీస్తుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. దువ్వూరు ద్వారకానాథరెడ్డి,కార్యదర్శి డా. ఆశోక్,యాక్షన్ కమిటీ చైర్మన్ డా. ఆశోక్‌రెడ్డిలు రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కోఠిలోని ఐ.ఎం.ఏ.హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నకిలీ వైద్యులు కేవలం ఫస్ట్ ఏయిడ్ సేవలకే తగిన అర్హులని, వీరి ప్రాక్టీసును రాష్ట్రంలో నిషేధించి, ప్రజల ప్రాణాలకు తగిన రక్షణ కల్పించాలన్నారు. రాజకీయ ప్రయోజనాలకోసం,ఓట్ల రాజకీయ ప్రయోజనాలకోసం వైద్యానికి అర్హులుగా చట్ట పరిధిలోకి తీసుకువచ్చే ప్రయత్నాలను మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. నకిలీ వైద్యులు డాక్టర్లుగా గ్రామాల్లో బోర్డులు పెట్టుకుని,తమ వద్దకు వచ్చిన ప్రజలకు మితిమీరిన స్టిరాయిడ్స్,మందుల మోతాదులను వయస్సుతో సంబంధం లేకుండా పిల్లలకు పెద్దలకు ఇస్తూ వారి ప్రాణాలను బలిగొంటున్నారని,ఇది ఒక విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్య సంక్షోభాఇనికి దారితీస్తుందన్నారు. ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్న నకిలీ వైద్యుల ను రాజకీయ లబ్ధికోసం వారిని ప్రొత్సహించే చర్యలకు దిగడాన్ని ఐ.ఎం.ఏ.తెలంగాణ శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ నకిలీ వైద్యులు ఏక్కడైనా ఆర్.ఎం.పి.లు,పి.ఎం.పి.ల బోర్డులు పెట్టుకున్న చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ 34వ సెక్షన్ ప్రకారం అర్హతలేని నకిలీ వైద్యుల ప్రాక్టీసును వెంటనే నిషేధించాలని,సెక్షన్54 ప్రకారం వారిని నేరస్తులుగా పరిగణించి కఠినమైన చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నేషనల్ మెడికల్ కౌన్సిల్‌ను వారు డిమాండ్ చేశారు.

## కె.పి.హెచ్.బి. సీఐని అభినందించిన

# పిడికిటి గోపాల్ చౌదరి



కూకట్ పల్లి మేజర్ న్యూస్: కె.పి.హెచ్.బి. ఏ సి హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రెడ్డి ని కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి ఘనంగా సత్కరించారు. సిఐ రాజశేఖర్ రెడ్డి కి పూల బొకేతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిడికిటి గోపాల్ చౌదరి.

# స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో వైశ్యుల వాటా ఎంత

## వైశ్య వికాస వేదిక




సోమాజిగూడ/ మేజర్ న్యూస్ : రానున్న స్థానిక సంస్థ ఎన్నికల దృాఎష్టిలో ఉంచుకొని రాజకీయంగా వెనుకబాటు లో ఉన్న వైశ్యులకు ఎంత శాతం వాటాను ప్రభుత్వం ఇస్తుందని వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వైశ్య వికాస వేదిక కార్యవర్గ సభ్యులతో కలిసి మాట్లాడారు . ప్రభుత్వం గానీ , పార్టీలు గానీ తమ జనాభా దామాషా ప్రకారం సీట్లను కేటాయించాలని అయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఈ.బి.సి రిజర్వేషన్ లలో కూడా పెద వేశ్యుల కు ప్రత్యేక కోటాను కేటాయించాలని అయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఆధ్వర్యం లో నిర్వహించిన సకల జనుల సర్వే లో తమ జనాభా 4 % వుందని ప్రభుత్వ లెక్కలు చెబుతుండగా కేవలం తమ సామాజిక వర్గం నుంచి ఒక్కరు మాత్రమే రాజకీయ ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న మున్సిపల్ ఎన్నికలలో తమ జనాభా లెక్కల ప్రకారం సీట్లను కేటాయించాలని , రాష్ట్రం లో 40 కి పైగా నియోజక వర్గాలలో 10 వేలకు పైగా జనాభా తో వున్న తమ సామాజిక వర్గం కి అన్ని పార్టీలు సీట్ల కేటాయింపు లో సమ న్యాయం చేయాలని కోరారు. తమకు ఎన్నికలలో సరైన ప్రాతినిధ్యం కల్పించ క పోతే మార్చి నెలలో ఎన్టీఆర్ స్టేడియం లో రాజకీయ రణ భేరి కార్యక్రమాన్ని నిర్వహించి తమ సత్తా చాటుతామని అన్నారు. ఏ పార్టీ అయితే తమకు సముచిత స్థానం కల్పించి ఎక్కువ సీట్లను కేటాయిస్తా రో ఆ పార్టీ కి తాము సంపూర్ణ మద్దతును ప్రకటిస్తామని ఆయన తెలిపారు. తమ సామాజిక వర్గం అభివృాఎద్ధికి ఇతర పైశ సంఘాలతో కలిసి పని చేస్తామని, పైసల సమగ్ర అభివృాఎద్ధి తమ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. సమావేశం లో సంఘం సభ్యులు ప్రధాన కార్యదర్శి ఏం.రమేష్ , సముద్రాల రమేష్ , కే.రాం నరేష్ , బుక్కా సమ్మయ్య , ఉప్పల శ్రావణ్ కుమార్, ఉప్పల శ్రీధర్ ,దయాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.